ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముఖ్యమంత్రి గారి కార్యాలయం - అద్దె వాహనములు సమకూర్చిన శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు కు ఏప్రిల్, 2020 - నెలకు అయిన ఖర్చు రూ.63,400/- (అరవై మూడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) ను మంజూరు చేయుట – జారీ.

సాధారణ పరిపాలన (ప్రోటోకాల్ - ఎ) శాఖ

జీ.ఓ. ఆర్ టి సంఖ్య:955 తేదీ: 09-06-2020.

క్రింది వాటిని **పరిశీలించండి:-**

డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి వారి లేఖ సంఖ్య 24120/ సి2/డిఓపి/2020, తేది:28-05-2020

***

ఉత్తర్వు:

పై సూచిక లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవలురు, మంగళగిరి వారు ముఖ్య మంత్రి గారి కార్యాలయం లోని అధికారికి శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు, వారికీ సంబంధించిన ఏప్రిల్, 2020 - నెలకు అయిన ఖర్చు రూ.63,400/- (అరవై మూడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) కు అసలు బిల్లులను పంపిస్తూ వాటికి నగదు జమచేయమని కోరినారు.

2. ప్రభుత్వము పై సూచిక లో డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం వారు పంపిన ప్రతిపాదనలను పరిశీలించి ముఖ్య మంత్రి గారి కార్యాలయం లోని అధికారికి సంబంధించి ఏప్రిల్, 2020 - నెలకు శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు వారి ద్వారా సమకూర్చిన అద్దె వాహనములకు అయిన ఖర్చు రూ.63,400/- (అరవై మూడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) "2052- సెక్రటేరియట్ సాధారణ సర్వీసులు - ఎం హెచ్ -090- సచివాలయం - ఎస్ హెచ్ (05) – మంత్రి వర్యులకు కేటాయించిన వ్యక్తిగత సిబ్బందికి – 130 – ఆఫీస్ ఖర్చులు - 134 – ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకొనుట, నుండి మంజూరు చేయుచు ఉత్తర్వులు జారీ చేయడమైనది

3. పై పేరా 2 లో మంజూరు చేసిన నగదును శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు కు పంపిణీ చేయు వివరాలు క్రింద తెలియచేయడమైనది.

వరుస సంఖ్య	ఏజెన్సీ	మంజూరు చేసిన నగదు	బ్యాంకు ఖాతా సంఖ్య	ఐ ఎఫ్ ఎస్ సి కోడ్	పాన్ సంఖ్య
అ	శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు	63,400=00	ఖాతా సంఖ్య 32953070000135సిండికేట్ బ్యాంకు, ఎ.పి. సెక్రటేరియట్ బ్రాంచ్, వెలగపూడి	SYNB0003295	ADVFS3362B
	మొత్తము	63,400=00			

4. సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ వారు, పైన మంజూరు చేసిన నగదును సంబంధిత ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ప్రవీణ్ ప్రకాష్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, (రాజకీయ)(పూర్తి అదనపు బాధ్యతలు)

ఈ క్రింది వారికి:

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ . సి) శాఖ (అసలు బిల్లుల తో)

డైరెక్టర్, ప్రోటోకాల్ కార్యాలయం, నవులూరు, మంగళగిరి

ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంజనేయ టవర్స్, ఇబ్రహీంపట్నం, విజయవాడ.

శ్రీ లక్ష్మి ప్రసన్న ట్రావెల్స్, గుంటూరు.

//ఉత్తర్వుల మేరకు :: జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి)